క్లుప్తంగా

నేడు ఉండిలో పీవీఎల్ ఎన్నికల ప్రచారం

ఉండి: ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 9వ తేదీ గురువారం మండలంలోని యండగండి గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులకు, కార్యకర్తలు ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

సంక్షేమ సారథి సీఎం జగన్



వేంపాడులో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలే ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయని వేంపాడు మాజీ సర్పంచ్ వీరమల్లు బోసు అన్నారు. వేంపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు అమూల్యమైన రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే ప్రతీ సంక్షేమ పథకం ఇంటికే వస్తుందని అన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేశామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి మరిన్ని సంక్షేమ పథకాలు మహిళలకు అందించి వారి గౌరవాన్ని మరింత పెంచుతారని అన్నారు. అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి జగన్ అందించిన సంక్షేమ పథకాలతో ప్రతీ సామాజికవర్గం ఆయనను అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో వీరమల్లు గంగయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్, పోలింగ్‌లను విజయవంతం చేద్దాం



ఉండిలో పోలింగ్‌పై వివరిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్

ఉండి: మాక్ పోలింగ్, పోలింగ్‌ను పీవోలు, ఏపీవోలు సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్ అన్నారు. బుధవారం ఉండి జెడ్పీ హైస్కూల్‌లో పీవోలు, ఏపీవోలకు మాక్‌పోలింగ్, పోలింగ్ అంశాలపై ప్రత్యేక అవగాహన, శిక్షణ తరగతులను నియోజకవర్గ ఆర్వో, జిల్లా జాయింట్ కలెక్టర్‌తో సంయుక్తంగా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవోలు, ఏపీవోలు సమన్వయంతో పనిచేసి పోలింగ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈవీఎంలపై అధికారులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని అన్నారు. మాక్‌పోల్ నిర్వహణ చేపట్టే విషయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. 13వ తేదీన జరిగే పోలింగ్ కోసం అధికారులంతా అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం అందించిన మార్గదర్శకాలు, నిబంధనల తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే వాటిని ఉన్నతాధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

నరసాపురం రూరల్ : మండలంలోని రుస్తుంబాద గ్రామంలో బుధవారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మరణించింది. సుమారు ఉదయం 5.30 నుంచి 6.30 గంటల మధ్య సమయంలో 216 జాతీయ రహదారిపై సుమారు 75 ఏళ్ల వయస్సు కలిగిన వృద్ధురాలిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. మృతి చెందిన వృద్ధురాలి చేతిలో సంచి ఉంది. మృతురాలు పసుపురంగు చీరపై ఆరెంజ్ కలర్ అంచుకలిగి ఉంది. వీఆర్వో మిరియాల లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని రైటర్ సత్యనారాయణ తెలిపారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

యలమంచిలి: ఎన్నికల విధుల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శి సీతారామరాజు ఫొటోగ్రాఫర్ శ్రీనివాసరావులపై దాడి చేశాడనే అభియోగంపై ఇలపకుర్రు గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్‌ను మంగళవారం రాత్రి అరెస్ట్ చేసినట్లు ఎస్సై కాకి శివ నారాయణ తెలిపారు. అతనిని బుధవారం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఆయన చెప్పారు.

నేడు ఎన్నికల ప్రచారం ఇలా

నరసాపురం రూరల్: నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలతో కలిసి గురువారం ఉదయం 7 గంటల నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. మొగల్తూరు మండలంలోని పాతపాడు నుంచి నరసాపురంలో ప్రచారం నిర్వహిస్తారు.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



చినఅమిరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని, మళ్లీ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీదే అధికారమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని చినఅమిరం, కొవ్వాడ, కొవ్వాడ అన్నవరం, నరసింహపురం గ్రామాలలో బుధవారం నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబంలో ప్రతి ఒక్కరికి మేలు జరిగే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. 2014లో చంద్రబాబు నెరవేరని 600 పైగా హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలను మోసం చేశాడన్నారు. 2019లో చంద్రబాబును 23 సీట్లకే పరిమితం చేశారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరాభిమానాలు చూసి ఎన్నికల్లో ఒంటరిగా ఎదుర్కొనలేక జనసేన , బీజేపీతో ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని విమర్శించారు. చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. భీమవరం నియోజకవర్గంలో నాడు, నేడు కూడా తాను మాత్రమే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన పులపర్తి అంజిబాబు ఏ అభివృద్ధి పని చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి పార్టీ కండువా కప్పుకుని ఎన్నికల్లో పోటీ చేయడానికి రావడం తప్ప ప్రజలకు ఆయన చేసింది ఏమి లేదని అన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 50 వేలు నుంచి 10 లక్షల వరకు లబ్ధి చేకూర్చారన్నారు. అలాగే 17 మెడికల్ కళాశాలలు, 16 లక్షలకు పైగా ఉద్యోగాలు, హార్బర్లు, పోర్టులు నిర్మిస్తున్నారన్నారు. గ్రామస్థాయిలో సచివాలయాలు, ఆర్‌బీకే సెంటర్లు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించడంతో ఏ వార్డుకు, గ్రామానికి వెళ్లినా అభిమానంతో సొంత కుటుంబ సభ్యునివలె అప్యాయంగా పలకరించి అండగా ఉంటున్నారన్నారు. నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను, నియోజకవర్గంలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, మాజీ సర్పంచ్ గొట్టుముక్కల సత్యనారాయణరాజు (ధర్మరాజు), పద్మరాజు, ఉద్ధరాజు రాజేష్ వర్మ, రేవుల గడ్డ రాజ్ కుమార్, వేగేశ్న నరసింహరాజు, జి. గంగరాజు, ఎ చినసాయిరాజు,టిఎస్ రావు, పి. ఆశీర్వాదం, గొరిపర్తి సత్యనారాయణ, ఇందుకూరి ఆంజనేయ రాజు, కలవపల్లి రంగారావు తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం



దిరుసుమర్రులో ఎన్నికల ప్రచారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో గత 58 నెలల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్నాని మరోసారి శాసనసభ్యునిగా అవకాశమిస్తే రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా అభివృద్ధి చేసుకుందాని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని బుధవారం సాయంత్రం గొల్లవానితిప్ప, దిరుసుమర్రు, యనమదుర్రు గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్‌లు చిల్లే వెంకటేష్, కోళ్ల బాలకృష్ణ, బూరబత్తుల రామ్మూర్తి, తిరుమల విజయరామ్, గుద్దటి వెంకట రామారావు, పెనుమాల నరసింహస్వామి, బద్దా శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలి



భీమవరం ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో క్రీడాపోటీల శిక్షణ తరగతులు ప్రారంభించిన దృశ్యం

భీమవరం: చిన్నతనంలోనే విద్యార్థుల్లో క్రీడలు పట్ల ఆసక్తి కలిగించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు అన్నారు. కళాశాలలో సబ్‌జూనియర్ స్థాయి బాలలకు బ్యాడ్మింటన్, చదరంగం క్రీడల్లో నెలరోజులు పాటు నిర్వహించే ఉచిత శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. నూతన విద్యా విధానంలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, వ్యక్తిగత నైపుణ్యం, మనోవికాసం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రిన్సిపాల్ కెవి మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ తమ కళాశాలలో గత కొన్నేళ్లుగా విద్యార్థులకు షటిల్ బ్యాడ్మింటన్, చెస్ తదితర క్రీడలపై శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి సత్యనారాయణరాజు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ పి భువనేశ్వరి, కిరణ్‌కుమార్‌వర్మ, ఐ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించండి



అగ్రహారంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

ఉండి: ఈ నెల 13వ తేదీన పోలింగ్‌ను ప్రశాతంగా జరిగేలా అన్ని పార్టీలు, ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ అజిత అన్నారు. బుధవారం మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, ఎన్నార్పీ అగ్రహారం జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన బందోబస్తును పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తరచూ గొడవలు జరిగే ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా అనుమానం ఉన్న రౌడీ షీటర్లను బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అలాగే ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఎవరైనా ఇబ్బంది కలిగించే కార్యక్రమాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

లోసరిలో ఇంటింటా ప్రచారం



లోసరిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

భీమవరం అర్బన్: రాష్ట్రం బాగుండాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాలని, అలాగే నియోజవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను, నరసాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను గెలిపించుకోవాలని గ్రామ పార్టీ సీనియర్ నాయకుడు యాతం వెంకటస్వామి (సాయి) అన్నారు. భీమవరం మండలంలోని లోసరిలో బుధవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మద్దతుగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అభ్యర్థులు ప్రజలను మభ్య పెట్టేందుకు నెరవేరని హామీలను తెరపైకి తీసుకువస్తున్నారని ఆరోపించారు. గుద్దటి శ్రీనివాస్, సత్యనారాయణ ఉన్నారు.

వైఎస్సార్ సీపీకి అఖండ మెజార్టీ తథ్యం

- సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



చెరుకుమిల్లి గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు

ఆకివీడు: ప్రజల ఉత్సాహమే వైఎస్సార్ సీపీకి అఖండ మెజార్టీ వస్తుందని గట్టి నమ్మకం కల్గుతుందని నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్.నర్సింహరాజు చెప్పారు. మండలంలోని చెరుకుమిల్లి, అయిభీమవరం, మందపాడు, దుంపగడప గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సుమారు ఐదు గంటల పాటు కొనసాగిన ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది. ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పడుతూ స్వాగతించారు. ఈ సందర్భంగా ఉమాబాల, పీవీఎల్ మాట్లాడుతూ మహిళల ఉత్సాహం చూస్తే భారీ మెజార్టీ తథ్యమన్నారు. జగన్ అందజేస్తున్న సంక్షేమ పథకాల్ని ప్రజలు పూర్తిగా స్వాగతిస్తున్నారని చెప్పారు. జగన్‌పై నమ్మకంతో మళ్లీ సీఎంగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సంక్షేమ పథకాలు మా ఆర్థిక స్థితిని మెరుగు పరచాయని చెబుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, త్రిసభ్యకమిటీచైర్మన్ కేశిరెడ్డి మురళీ, నాయకులు మంతెన సునిల్‌కుమార్, కనుమూరి ఆనంద వర్మ, దాట్ల బోసు రాజు,కొట్టు ఆంజనేయులు, సర్పంచ్‌లు నందమూరి ప్రకాశం, గాలి సామ్రాజ్యం, గ్రామ పార్టీ అధ్యక్షులు మంతెన రామచంద్రరాజు(సుఖీ), అల్లూరి సుబ్బరాజు, యడవల్లి శ్రీను, కొట్టు మాణిక్యాలరావు, అల్లూరి సంజయ్, కవిటం సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



వేంద్రలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు

పాలకోడేరు: పాదయాత్రలో ప్రజలు కష్టాలు తెలుసుకుని ముఖ్యమంత్రి అయ్యాక జగనన్న నవరత్నాల పేరుతో పేదలకు మేలు చేశారని ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు అన్నారు. పాలకోడేరు మండలం వేంద్ర గ్రామంలో బుధవారం ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని ఇంట్లో జరిగిన మేలును దృష్టిలో పెట్టుకుని ఓట్లేసి మరలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వాని గెలిపించాలని కోరారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజును, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి విజయం చేకూర్చాలని కోరారు. పీవీఎల్ నరసింహరాజు గత ఎన్నికల్లో ఓటమి పాలైన నిరంతరం ప్రజల్లోనే ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో నడిపించారని తెలిపారు. అలాగే బీసీ సామాజిక వర్గానికి చెందిన న్యాయవాది ఎంపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టారని గతంలో నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థినిగా ఈ సామాజిక వర్గానికి కేటాయించలేదని వచ్చిన అవకాశాన్ని అందరూ ఐకమత్యంగా ఉండి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడలి నాగేశ్వరి, ఎంపీటీసీ పాలా జ్యోతి, పాలా చిన్నా, కేసుబోయిన వెంకటేశ్వరరావు, పాలా శ్రీనివాస్, వేగి రమణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవాలి

పెనుగొండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సింగిల్‌గా ఎదుర్కోలేక, పార్టీలన్నీ కూటమిగా వస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఆచంట అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం పెనుగొండలో రెడ్డి కల్యాణ మండపంలో నిర్వహించిన రెడ్డి సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కుల,మత, వర్గాలకు అతీతంగా సీఎం జగన్ రాష్ట్రంలో పరిపాలన సాగించారన్నారు. పారదర్శకంగా సంక్షేమాన్ని ప్రజల ముంగిటకు తీసుకు వచ్చారన్నారు. అయితే టీడీపీకి చెందిన వర్గం నాయకులు కుయక్తులు, దుష్ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. లేనివాటిని ఉన్నట్లుగా చూపిస్తూ మోసం చేస్తున్నారన్నారు. సీఎం జగన్ పాలనలో జరిగిన మంచిని అన్ని వర్గాల ప్రజలకు వివరించి, మద్దతును కూడగట్టి విజయాన్ని అందించాలనికోరారు. కార్యక్రమంలో రెడ్డి సంఘ నాయకులు మేడపాటి చిరంజీవి రెడ్డి, మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, తాడి నాగిరెడ్డి, నల్లిమిల్లి వేణు ప్రతాపరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు తాడి సుబ్బిరెడ్డి, పంచాయతీ సభ్యుడు వెలగల శ్రీనివాసరెడ్డి, జనార్థన స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎస్ఎస్ఎస్ రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి అండగా నిలుద్దాం



యండగండిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



చెరుకువాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ సాంబశివరావు

గ్రామాల్లో విస్తృతంగా వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారాలు

ఉండి: మనకు ఈఐదేళ్లు మంచి చేసిన వైఎస్సార్ సీపీకి అండగా నిలుద్దామని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్ ప్రచార గాలి ప్రభజనంలా వీస్తుంది. చిలుకూరు, చెరుకువాడ, యండగండి తదితర గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు ముదునూరి వెంకటసోమరాజు, కొండవేటి సాంబశివరావు, గోగులమండ చినకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి చేసిన జగనన్నను ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. మన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తువేసి ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజును, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కొండవేటి సత్యనారాయణ,స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొర్రపాటి అనిత, బందెల ప్రమీల, నడింపల్లి బలరామరాజు, టమటమల గోపాలకృష్ణమూర్తి, వర్ధనపు ప్రసంగి, వేగేశ్న వేణు, నాగరాజు, నాగన్న, తాడేపల్లి చిరంజీవిరాజు, రవి, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల సంక్షేమానికి సీఎం జగన్ కృషి



వీరవాసరంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

వీరవాసరం: బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ వైఎస్సార్ సీపీ ఒక్కటేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. వీరవాసరం మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం బూత్ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేసిన గొప్ప నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పరిపాలన తీసుకు వచ్చి గొప్ప నాయకుడుగి గుర్తింపు పొందారన్నారు. భీమవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హయాంలో జరిగిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బూత్ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ



భీమవరంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీనివాస్(ఫైల్)



ఎన్నికల ప్రచారంలో శ్రీనివాస్ కోసం ఎదురుచూస్తున్న మహిళలు



భీమవరంలో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి ఉమాబాలతో కలసి గ్రంధి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం (ఫైల్)

భీమవరం: నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత ఐదేళ్లుగా నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన శ్రీనివాస్ ఓట్లు కోసం ఎక్కడికీ వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా దారిపొడవునా శ్రీనివాస్‌కు పూలవర్షం కురిపిస్తు, మంగళహారతులతో స్వాగతం పలుకున్నారు. ఎన్నికలకు ముందే దాదాపు ప్రతి గ్రామం, పట్టణంలోని అన్ని వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో నిత్యం ప్రజలతో కలసి వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేయడంతో ప్రజల్లో ఒకరిగా కలిసి పోయారు. దీనితో గ్రామాలు, పట్టణంలోని మహిళలు, వృద్ధులు ఎన్నికల ప్రచారంలో ఎదురొచ్చి మరీ ఫ్యాన్ గుర్తుకే ఓటేస్తాం. జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుంటామంటూ ఆనందంతో చెబుతున్నారు.

● ఆత్మీయ సమావేశాలతో అన్ని వర్గాలతో మమేకం.....

వాణిజ్య సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో వివిధ వర్గాల ప్రజలకు అందజేసిన నవరత్నాల పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి, మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్నిఆదరించాలని కోరారు. భీమవరం పట్టణానికి నూతన జిల్లా కేంద్రంగా చేయడానికి తానుచేసిన కృషి, మంత్రి పదవిని సైతం వదులుకోవడం వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ ఆకట్టుకుంటున్నారు. అలాగే తిరిగి తాను ఎమ్మెల్యే ఎన్నికైతే చేపట్టబోయే అభివృద్ధిని క్షుణ్ణంగా చెబుతున్నారు.

● ఎంపీ అభ్యర్థి ఉమాబాలతో కలసి ప్రచారం.....

గ్రంధి శ్రీనివాస్, నరసాపురం పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలతో కలసి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలంటూ ప్రచారం చేస్తుండగా కూటమి అభ్యర్థులు ఎవరికివారే యమునా తీరే అన్నట్లు ప్రచారం సాగుతోంది. కూటమిలోని మిగతాపార్టీల కండువాలను సైతం మెడలో వేసుకోవడం లేదంటూ వారిమధ్య ఐక్యత ఏపాటితో అవగతమవుతుందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. మొత్తం మీద వైఎస్సార్ సీపీ ప్రచారంలో దూసుకుపోతుండడంతో ప్రత్యర్థి పార్టీలకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.